వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 30 జూలై 2025

## అర్జీలు ఇచ్చిన ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుంది.

### స్వగ్రామం ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి

**రాజంపేట జూలై 29 ప్రభాతవార్త:**



రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించి, ప్రజలను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్చంలతో సత్కరించి సన్మానించారు.



శ్రావణమాసం మొదటి మంగళవారం శ్రీ మంగళ గౌరీ వ్రతం కార్యక్రమం సందర్భంగా ఈరోజు ప్రత్యేక అలంకరణ లో శ్రీ. కనక దుర్గాదేవి దర్శనం ఓం శ్రీ మాత్రే నమః

# కడప గడపకు కృష్ణా జలాలు

**పోతిరెడ్డిపాడు హెచ్ఆర్ ద్వారా 31వేల క్యూసెక్కుల నీరు**

**ఆదినిమ్మాయి పల్లె వద్ద 15670క్యూసెక్కులు**

**హంద్రీనీవాకు 2818 క్యూసెక్కులు**

**కేసీ కెనాల్‌కు 230క్యూసెక్కుల నీరు**



**రాజంపేట, జూలై 29, ప్రభాతవార్త:**

కరువు సీమలో కృష్ణా జలాలు సవ్వడి చేస్తున్నాయి. శ్రీశైలం రిజర్వాయర్‌కు కృష్ణా జలాలు పోటెత్తుతుండటంతో పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 31వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మరోవైపు కుందూ నది పొంగి ప్రవహిస్తోంది. కృష్ణా జలాలు జిల్లాలో అన్ని సాగు నీటి వనరులకు విడుదల అవుతున్నాయి. కడపకు సమీపంలోని ఆది నిమ్మాయి పల్లె ఆనకట్ట వద్ద 15670 క్యూసెక్కుల వరద ప్రవాహం జరుగుతోంది. జిల్లాలో పశ్చిమ ప్రాంత రైతాంగానికి జీవనాడి అయిన కేసీ కెనాల్‌కు 230క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మరోవైపు హంద్రీనీవా సుజల ప్రవంతి కాలువకు 2818 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. మరోవైపు బుధవారం నాటికి గండికోట కూడ కృష్ణా జలాలు చేరుకోనున్నాయి. అధికారులకు గాలేరు నగరి ప్రధాన కాలువ ద్వారా నీరు వస్తాయని సమాచారం అందింది. మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు 1.98 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉండగా 2.10లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలంకు ఇన్ ఫ్లో కొనసాగే పక్షంలో పైన పేర్కొన్న ప్రాజెక్టులకు నీటి విడుదల మరింత పెంచే అవకాశం ఉందని ఇరిగేషన్ వర్గాలు తెలిపాయి. దీని వల్ల కడప జిల్లాలో పులివెందుల, కడప, మైదుకూరు, జమ్మలమడుగు, కమలాపురం నియోజికవర్గాలో వరి సాగుకు రైతులు సమాయత్తం అవుతున్నారు. ఖరీఫ్‌లో భారీగా పంట సాగు చేసే అవకాశం కనిపిస్తోంది. ఇంకా కృష్ణా జలాలు శ్రీశైలంకు వచ్చే కొద్ది నీటి విడుదల మరింత పెరుగుతుంది.





## నాయకులు జవాబుదారితనంగా పనిచేయాలి

### ప్రజాదర్బార్ కార్యక్రమంలో అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి



**రాయచోటి పట్టణం, జూలై 29: ప్రభాతవార్త:**

మంగళవారం రోజు సాయంత్రం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి విద్యుత్ మరియు రెవెన్యూ అధికారులకు ప్రజలకు సకాలంలో నాణ్యమైన విద్యుత్తును అందించి, రెవిన్యూ సమస్యలను తొందరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు..

## కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిస్తాం

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్రాజు



ఒంటిమిట్ట నాయకులతో సమావేశమైన టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్రాజు

**రాజంపేట, జూలై 29 ప్రభాతవార్త**

ఒంటిమిట్ట జడ్పిటిసి స్థానాన్ని కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిస్తామని టిడిపి జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఉప ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. ఒంటిమిట్ట జడ్పీటీసి స్థానానికి ఎన్నిక జరిగిన నేపథ్యంలో ఒంటిమిట్ట నాయకులతో మంగళవారం ఆయన సమావేశం అయ్యారు.ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఘన విజయాన్ని అందిద్దామని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నాయకుడు కార్యకర్త ఉప ఎన్నిక ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఘనవిజయం సాధించి కానుకగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, యువ నేత లోకేష్ కి ఇస్తామన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామస్థాయిలో మనం చేసిన మంచిని వివరిస్తూ ప్రజలు పోలింగ్ బూత్ కి వచ్చి మన అభ్యర్థికి ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రతిష్టాత్మకంగా తీసుకొని మాటలు కాకుండా చేతల్లో మన సత్తా చూపించినప్పుడే విజయం సాధించగలుగుతామని ఆయన తెలియజేశారు.

## యువత డ్రగ్స్ గురించి చర్చించుకోవాలి

### మండల విద్యాశాఖ అధికారి రామక్రిష్ణయ్య

**పులివెందుల ,జూలై 29 ,ప్రభాత వార్త:**

మాదక ద్రవ్యాల గురించి నేటి యువత చర్చించుకోవాలని లింగాల ఏ ఎస్ ఐ శేషయ్య పేర్కొన్నారు. లింగాల మండలం పెద్ద కుడాల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణ పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏఎస్ఐ శేషయ్య మాట్లాడుతూ గంజాయి, కోకైన్, పొగాకు లాంటి మాదక ద్రవ్యాలతో పాటు మత్తు పానీయలు అమ్మడం తో పాటు సేవించడం కూడా నేరమే కాబట్టి వాటి జోలికి పోకుండా ఉండటం తోనే అసాంఘిక కార్యక్రమాలు నివారించే దిశగా అడుగులు వేయడం విద్యార్థి దశ నుండే సాధ్యం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి రామక్రిష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు నిత్యం డ్రగ్స్ అంటే మాదక ద్రవ్యాలు, మత్తు పానీయలు గురించి నిత్యం చర్చించుకోవడం ద్వారా కూడా మాదక ద్రవ్యాలు అరికట్టేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ చదువు లో గాని, వేరే ఏ విషయాలలో అయినా మానసిక ఒత్తిడి తో ఉన్న సమయంలో మత్తు బారిన పడకుండా యోగ చేయడం ఎంతో ప్రయోజనం ఉంటుంది అని తద్వారా ప్రతి ఒక్కరు యోగ చేయడం వలన ఆరోగ్యం గా ఉంటారని అన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ పోస్టర్ లు విడుదల చేశారు. అలాగే లింగాల ప్రాథమిక వైద్యాశాల మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో రక్త గ్రూప్ నిర్ధారణ మరియు రక్తహీనత పరీక్షలు నిర్వహించి ఫలితాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, ప్రాథమిక వైద్యాశాల సూపర్ వైజర్ ఆశియా బేగం, మురారి చింతల మిడ్ హెల్త్ హెల్త్ ప్రొవైడర్ పుష్పావతి, ఏఎన్ఎం అనురాధ, పాఠశాల ఉపాధ్యాయ బృందం నాగార్జున రెడ్డి, సెల్వరాజ్, సుధారాణి, యుగంధర్, అంకాల్ రెడ్డి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.




## తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత పిల్లలదే



సమావేశంలో మాట్లాడుతున్న దీప వెంకట్




**పీలేరు జూలై 29 ప్రభాతవార్త:**

అమ్మను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుమార్తె స్వర్ణభారత్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ దీప వెంకట్ పేర్కొన్నారు. పీలేరులోని వీఎస్ఎన్ సిద్ధార్థ పాఠశాలలో మంగళవారం జరిగిన ఏక్ పేడ్, మా కే నామ్(అమ్మ పేరిట ఒక మొక్క)ఖి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో ఎటువంటి పరిమితులు, షరుతులు లేకుండా ప్రేమించేది తల్లి మాత్రమేనని, తల్లి తరువాత మొక్కలు మాత్రమే స్వచ్ఛమైన ప్రేమను అందించగలవన్నారు. అందుకనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏక్ పేడ్, మా కే నామ్ కార్యక్రమం ద్వారా దేశంలో పచ్చదనం పెంపు కోసం నడుం బిగించారన్నారు. తల్లిని ప్రేమించే వారందరూ తమ తల్లి పేరిట ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నది మోదీ ఆశయం. ఆయన లాగే తన తండ్రి వెంకయ్య నాయుడికి తల్లి అంటే ఎంతో ప్రేమ అన్నారు. ఆయన 13 నెలల పసికందుగా ఉన్నప్పుడే కన్నుమూసినప్పటికీ ఆమె కలను సాకారం చేసే క్రమంలో ఆయ న రాజకీయాల్లోకి ప్రవేశించి దేశంలోనే రెండవ ప్రాధాన్యత పదవి అలంకరించారన్నారు. తన బిడ్డ పెద్ద న్యాయవాదిగా ఎదిగి, విమానాల్లో తిరుగుతాడని తమ నానమ్మ అందరితో చెప్పుకునేదని, ఆమె స్నేహితులు, దగ్గరి బంధువుల ద్వారా ఆ విషయం తెలుసుకున్న వెంకయ్య నాయుడు బీఎల్ పూర్తి చేసి బార్ అసోసియేషన్లో రిజిస్ట్రేషన్ చేసే సమయంలో ఎమర్జెన్సీ కారణంగా జైలుకు వెళ్లాల్సి రావడం, అక్కడ ఆయనకు రాజకీయ ఆకాంక్ష ఏర్పడడం, తదనంతరం ఆయన పూర్తి స్థాయి రాజకీయాల్లో ప్రవేశించడం అందరికీ తెలిసిందేనన్నారు. తన తండ్రిని స్ఫూర్తిగా తీసుకుని స్వర్ణభారత్ ట్రస్టు స్థాపించి దాని ద్వారా నేటికి 1.85 లక్షల మందికి ఉపాధి అవకాశాలు, 6 లక్షల మందికి ఉచిత వైద్య సదుపాయం కల్పించామన్నారు. అంతే కాకుండా బాల బడి దగ్గర నుంచి సీబీఎస్ఈ పాఠశాల వరకు నిర్వహిస్తూ వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా, నామమాత్రపు రుసుముతో విద్యాబుద్ధులు నేర్పుతున్నామన్నారు. జీవితంలో ఉన్నతంగా స్థిరపడడానికి విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఆ దశలో ఎన్నో క్రమశిక్షణతో మెలిగి తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఒక నిర్దిష్ట ప్రణాళిక రూపొందించుకుని, టీవీలు, సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ ఆ ప్రణాళిక ప్రకారం అభ్యసిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. తల్లిదండ్రులు ఆకాంక్షలు నెరవేర్చిన వారే నిజమైన సంతానమని, ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. పీలేరు వంటి గ్రామీణ ప్రాంతంలో గడిచిన 25 ఏళ్లుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న వీఎస్ఎన్ సంస్థ ఎంతో అభినందనీయమని కొనియాడారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వీఎస్ఎన్ సిద్దార్థ విద్యాసంస్థల అధినేత్రి వడ్లమూడి మాధవి, బీజేపీ నేత డా. పొత్తూరి శ్రీకాంత్, విష్ణు మోటార్స్ సీఈవో చేబ్రోలు శ్వేత, ఎంఈవోలు లోకనాథరెడ్డి, పద్మావతమ్మ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, న్యాయవాది చంద్రశేఖర్‌రెడ్డి, రమణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై కరంట్ స్థంభాలాట..!

**(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)**



కొన్ని సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పడి ఉంటాయి. ఇలాంటి సమస్యలు అన్నమయ్య జిల్లాలో కోకొల్లలు. దశాబ్దాలుగా సమస్యలున్నా హామీలకే పరిమితమవుతుండడం విచారకరం. వివిధ ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, విపక్షాలు తీవ్రస్థాయిలో స్పందించినా కొన్ని సమస్యల పరిష్కారంలో దశాబ్దాల తరబడి జాప్యం నెలకొంటూనే ఉంటుంది. అన్నమయ్య జిల్లాలో ఈ కోవలో రోడ్డు మధ్యలోనే కరంట్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, రోడ్డుకు అతి తక్కువ ఎత్తులోనే కరంట్ తీగలు వ్రేళాడుతూ ప్రమాదకరంగా ఉన్నా ఎవ్వరూ పట్టించుకోరు. దీంతో మంగళవారం జిల్లాలో ఎప్పుడు జనరద్దీతో పాటు వాహనాల రద్దీ అధికంగా ఉండే రాజంపేట పట్టణం ఆర్ యస్ రోడ్డులో కాకతీయ కళాశాల సమీపంలో ఉన్న కరూర్ వైశ్యా బ్యాంక్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ నుండి మంటలు ఎగిసి పడ్డాయి. దీంతో ప్రజలు భయాందోళనలతో పరుగులు తీయక తప్పలేదు. ఇటీవల రాజంపేట పట్టణంలోనే నూనెవారిపల్లెలో రక్షణగోడ లేని విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ షాక్ కొట్టి శ్రీనివాసులు అనే పారిశుధ్య కార్మికుడు దుర్మరణం పాలయ్యారు. జెసిబి డోర్ తీసి దిగే సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ నుండి వెలువడిన కరంట్ షాక్‌తో మృతి చెందిన సంఘటన విద్యుత్తు అధికారులపై తీవ్ర విమర్శలతో పాటు అన్ని వర్గాల ప్రజలను స్థానికంగా కలచివేసింది. జిల్లా వ్యాపితంగా అనేక చోట్ల నడిరోడ్డుకు, జనసంచారానికి సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్స్ ఎలాంటి రక్షణ గోడలు లేకుండా ఉన్నాయి. దీంతో అనేకచోట్ల ట్రాఫిక్‌కు ఈ కరంట్ స్తంభాలు సమస్యగా మారుతున్నాయి. డివిజన్, మున్సిపల్ కేంద్రాలకు చెందిన పట్టణాల్లో సైతం జనసంచారం అధికంగా ఉన్న చోటే ఇలాంటి పరిస్థితులున్నా ఎవ్వరికీ పట్టడం లేదు. ఇక కరంట్ తీగలైతే రోడ్డుకు 10 అడుగుల ఎత్తులో కూడా వ్రేళాడుతున్నాయి. ఇలాంటి వాటి విషయంలో స్థానికులు చేస్తున్న విజ్ఞప్తులు చెవిటివాని ముందు శంఖం ఊదిన చందంగా మారుతున్నది తప్పితే ఎలాంటి పురోగతి లేదు. ఒకవేళ ఎవడైనా కరంట్ స్థంభాలు విషయం విద్యుత్తు శాఖకు ఫిర్యాదులు చేసినా అవి బుట్ట దాఖలవ్వడం షరామామూలు తంతుగా మారుతున్నట్టు ఆరోపణలున్నాయి. ఏది ఏమైనా త్వరితగతిన రోడ్డు మధ్యలోనే ఉన్న కరంట్ స్థంభాలను, రక్షణ గోడలు లేని ట్రాన్స్‌ఫార్మర్స్‌ను, రోడ్డుకి క్రిందుగా వ్రేళాడే కరంట్ తీగల విషయంలో అవసరమైన చర్యలు సంబంధిత అధికార్లు తక్షణం తీసుకోనేందుకు వీలుగా స్పందించాల్సి ఉంది. సంబంధిత అధికార్లు ఈ విషయంలో కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి - ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి

**పెండ్లిమర్రి, జులై 29, ప్రభాతవార్త:**



మండలంలోని నందిమండలం గ్రామంలో మంగళవారం తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగా గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోందన్నారు. సిమెంటు రోడ్లు, పింఛన్లు, మౌలిక వసతులు కల్పించయడంతో పాటు ఇచ్చిన హామీలను నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. తొలి అడుగు కార్యక్రమాలు నిర్వహించడంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఇంకా ఏమైనా గ్రామంలో సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అంది అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందన్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్‌లో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ సమస్యను కూడా పరిష్కరిస్తున్నామన్నారు. అధికారులు కూడా గ్రామంలో సమస్యలు గుర్తించి పరిష్కరించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నందిమండలం గ్రామంలో మహిళలు సమస్యల పరిష్కరించాలని తెలపడంతో వెంటనే పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కిశోర్‌రెడ్డి, అన్నమయ్య, శ్రీనివాసులురెడ్డి, పంగా చంద్రశేఖర్, ఆంజనేయులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాటుసారా ఊట ధ్వంసం చేసిన అర్బన్ సీఐ

**పులివెందుల,జూలై 29, ప్రభాత వార్త:**

పులివెందుల అర్బన్ సీఐ చాంద్ బాషా నాటు సారా తయారీ కేంద్ర ఊటను మంగళవారం ధ్వంసం చేశారు. పులివెందుల మండలం అచ్చవెల్లి గ్రామ పొలాలలో గల చెక్ డ్యామ్ కు సమీపమున గుర్తు తెలియని వ్యక్తులు నాటుసారా తయారు చేయుచున్నారనేసమాచారంతో పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ మరియు వారి సిబ్బంది కలిసి వెళ్లి తనిఖీ చేయగా అక్కడ నాటు సారా తయారు చేయుటకు సిద్ధముగా ఉంచిన సుమారు 1000 లీటర్ల సారా ఊటను నిలువ ఉండగా దానిని ధ్వంసం చేశారు. పులివెందుల మండల కేంద్రంలో జూదం ఆడుతున్న ఐదు మంది జూదరులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 5440 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్టు అర్బన్ సీఐ చాంద్ బాషా తెలిపారు.

## ఎక్కువ టెండర్లు వేసినవారికే భూ కేటాయింపు చేయాలి

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త :



లలూమాల్ భూ కేటాయింపులపై ఎవరు అయితే ఎక్కువ టెండర్లు వేస్తారో వారికే భూ కేటాయింపు చేయాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. మంగళవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ విశాఖపట్నం, విజయవాడలో దుబాయ్ సంస్థ అయిన లలూ గ్రూప్‌కు మాల్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్దం చేస్తోందన్నారు. తక్కువ ధరలకు కేటాయించిన భూములపై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టెండర్లు పిలిచి ఎవరైతే ఎక్కువ మొత్తానికి బిడ్ వేస్తారో వారికే భూ కేటాయింపులు చేసి లోపాయికారి ఒప్పందాన్ని ప్రజలు ముందు బహిర్గతం చేయాలన్నారు. లలూగ్రూప్‌కు విజయవాడలో భూ కేటాయింపు జరపడంపై విమర్శలు వస్తున్నాయన్నారు. ఓ వైపు రాజకీయ కక్ష సాధింపులు, మరోవైపు ప్రభుత్వ భూములను బినామిలకు కారచౌకగా అప్పగించి జేబులు నింపుకునేందుకు ముఖ్యమంత్రి యత్నిస్తున్నారన్నారు. కార్పోరేట్ సంస్థకు విలువైన ప్రభుత్వ స్థలాలు కట్టబెట్టాలన్న యత్నంతో ప్రభుత్వం అవినీతి పర్వానికి తెర లేపిందన్నారు. ఒక కార్పోరేట్ సూపర్‌మార్కెట్ సంస్థకు ప్రభుత్వం విలువైన స్థలాలు కట్టబెట్టాల్సిన అవసరం ఏందని ప్రశ్నించారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే లక్ష్యంగా బోధన

### డిఈఓ డాక్టర్ సుబ్రమణ్యం



సమావేశంలో మాట్లాడుతున్న డిఈఓ సుబ్రమణ్యం

మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త :

విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే లక్ష్యంగా ఉపాధ్యాయులు బోధించాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ సుబ్రమణ్యం తెలిపారు. రూరల్ మండలంలోని గ్రీన్‌వ్యాలీ పాఠశాలలో జరుగుతున్న పలు జిల్లాల కేజీబివి ఉపాధ్యాయులు శిక్షణా కార్యక్రమాన్ని డిఈఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సామాజిక బాధ్యత వహించి విద్యార్థులలో సామాజిక స్పృహ కల్పించాల్సిందిగా కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో స్పూర్తి రగల్చాలన్నారు. సామాజిక అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారిని పోటీ ప్రపంచంలో ముందుంచగలమన్నారు. కస్తూరిబా పాఠశాలల్లో విద్య అభ్యసిస్తున్న పేద బాలికలను దత్తత తీసుకొని వారిని ఉత్తమ పౌరులుగా తీర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబివి రాష్ట్ర డిప్యూటి డైరెక్టర్ సి.దేవరాజు, సమగ్రశిక్షణా కమ్యూనిటి మెబలైజేషన్ అధికారి కరుణాకర్, సమగ్ర శిక్ష పూర్వ సెక్టోరియల్ అధికారి పఠాన్ మహమ్మద్‌ఖాన్, వెండర్ చంద్రశేఖర్‌రెడ్డి, గ్రీన్‌వ్యాలీ విద్యాసంస్థల ఛైర్మెన్ నాగరాజు, డైరెక్టర్ రంగారెడ్డి, అడ్మిన్ దివాకర్, రీసోర్స్ పర్సన్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నూతన కమిటీ ఏర్పాటు

గాలివీడు, జులై 29(ప్రభాతవార్త):



మండల నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశమైన వారు నూతన కమిటీకి అధ్యక్షులుగా బి.ఆంజనేయులునాయక్, ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎస్.అలీఅంబర్ బాషా, జనరల్ సెక్రటరీ ఎస్.రసూల్‌బాషా, గౌరవాధ్యక్షులు ఎం.రమ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. సుకుమార్, శివనాయక్, మదన్‌మోహన్, రాజేష్‌రెడ్డి, నరేష్ సభ్యులుగా కొనసాగుతున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోఓని పంచాయతీ కార్యదర్శులు సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ జాబీర్‌అహమ్మద్ పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం హేమమైన చర్య

పీలేరు జులై 29 ప్రభాతవార్త:



కూటమి ప్రభుత్వం ఎన్నో విధాలుగా పెద్దిరెడ్డి కుటుంబాన్ని అణిచివేయాలనే దూరంతో అనేక రకాల కేసులతో భయభ్రాంతులకు గురిచేసి చేయని తప్పుకు ఎంపీ మిథున్‌రెడ్డిని దోషిగా చేర్చి అరెస్టు చేయడం హేయమైన చర్య అని ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న ఎల్లప్ప అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు ఉన్నాయని అక్రమంగా వైసిపి నాయకులపై కేసులు బనాయించటం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు అదేవిధంగా వేల కుటుంబాలకు అనేక రకాల వృత్తులలో జీవనోపాధి కల్పించేందుకు పాల డైరీలు కాంట్రాక్ట్ వర్కులలో పేదలకు ఉపాధి కల్పిస్తున్న మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులపై కేసులు సృష్టించడం కోటమ్మ ప్రభుత్వం మానుకోవాలని అలాకానపక్షంలో ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసేందుకు వెనుకాడబోమని చిన్న ఎల్లప్ప ఒక ప్రకటనలో తెలిపారు.

## 31 లోపు కళాశాలలో చేరండి

### జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలకృష్ణమూర్తి


మదనపల్లె క్రైమ్, జులై 29 ప్రభాతవార్త.



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరములో చేరుటకు ఈనెల 31 చివరి తేదీ అని ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణ మూర్తి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అడ్మిషన్ పొందని పదవ తరగతి పాసైన విద్యార్థులు 31 లోపు కళాశాలలో చేరవచ్చు అన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరి విద్యను కొనసాగిస్తూ తల్లికి వందనం పొందాలన్నారు. టెన్త్ క్లాస్ పాస్ అయిన డ్రాప్ అవుట్స్ ను గుర్తించి కళాశాలలో చేరేటట్లు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. కళాశాలలో మధ్యాహ్న భోజనముతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, రికార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. కళాశాలలో ఉన్న సౌకర్యాలను, బోధనా సదుపాయాలను గుర్తించి తమ పిల్లల్ని చేర్చాలని . ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో క్రమశిక్షణతో కూడిన విద్య కాకుండా గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో శిక్షణ ఇవ్వబడుతున్నదన్నారు.

## మానవత్వం చాటుకున్న మేఐహెల్ప్యూ ఫౌండేషన్..

ప్రొద్దుటూరు అర్బన్, జులై 29, ప్రభాతవార్త :



స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ నందు గుర్తుతెలియని వ్యక్తి ఎర్రగుంట్ల పరిదిలో రైలు ప్రమాదంలో మరణించగా మృతదేహాన్ని మార్చురీ నందు ఉంచగా అంతిమ సంస్కరణలు చేయడానికి నాలుగు రోజులు గడిచిన బందువులు ఎవరు లేకపోవడంతో ఎర్రగుంట్ల రైల్వే పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్యూ ఫౌండేషన్ సుబహాన్‌ను సంప్రదించగా వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, సురేష్, ప్రసన్న కుమార్,పవన్ సాయిలకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా వారు కోరారు.

## చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి.



రామాపురం, జులై 29 ప్రభాతవార్త :

రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని యూనిట్ ఇంచార్జ్ తుమ్మల ఓబులేసు బూత్ ఇంచార్జ్ పుల్లగూర ప్రభాకర్‌లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి సూచనలతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మంగళవారం రామాపురం మండలంలోని చిట్లూరు గ్రామం పాలన్నగారిపల్లిలోని బూత్ నెంబర్ 63 లో ఇంటింటికి తిరిగి అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి తెలియచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలందరికీ బాగా తెలుసన్నారు, ఈ కార్యక్రమంలో "రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వక కార్యదర్శి యువ గళం టీం సభ్యుడు యూనిట్ ఇన్చార్జ్ తుమ్మల ఓబులేసు మరియు 63 వ బూతు ఇంచార్జ్ పుల్లగూర ప్రభాకర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ బుకింగ్‌పై క్షేత్ర స్థాయి పరిశీలన



సిద్ధవటం, జులై 29 ప్రభాతవార్త:

మండలంలోని భాకరాపేట, నేకనాపురం, మాధవరం, సిద్దవటం గ్రామాలలో ఈ పంట మొదలయింది మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో ఉన్న రైతు సేవ కేంద్ర సిబ్బందికి ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి ఉద్యాన పంటలలో పంట నమోదు పై అవగాహన కల్పించారు. ఈ క్రాప్ యాప్ లో ఉద్యాన పంటలైన మామిడి, చీని, నిమ్మ, అరటి, పసుపు, చామంతి తదితర పంటలను రైతు సోదరులు తప్పనిసరిగా ఈ పంట లో నమోదు చేసుకోవాలని తెలియచేసారు. ప్రతి రైతు భరోసా కేంద్ర సిబ్బంది ప్రతి రోజు తప్పనిసరిగా 50 ఎకరాలు పంట నమోదు చేయాలనీ ఆదేశించడమైంది. ఈ కార్యక్రమంలో రైతు సేవా సిబ్బంది పాల్గొన్నారు.శిలీనీత్రీంద పసుపు, ఉల్లి పంటలకు భీమా వర్తింపుప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన కింద పసుపు మరియు ఉల్లి పంటలకు భీమా కోసం ప్రీమియం చెల్లించుటకు జులై 31 2025 ఆఖరు తేదీ అని తెలియచేసారు. పసుపు పంటకు ఎకరాకు 180 రూపాయలు, ఉల్లి పంటకు ఎకరాకు 90 రూపాయలు చెల్లిస్తే పసుపుకు భీమా మొత్తం 225000 రూపాయలు మరియు ఉల్లికి భీమా మొత్తం 112500 రూపాయలు వర్తిస్తుందని తెలియచేసారు.పసుపు రైతులందరూ మీ సేవ కేంద్రాలలో భీమా కొరకు జులై 31 2025 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలియచేసారు.

## ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

తొండూరు జులై 29 ప్రభాతవార్త:



ప్రభుత్వ పాలనలో ప్రజలశ్రేయస్సు మర్చిపోయి, మాటలమాయతో కాలయాపన చేస్తోన్న కూటమి ప్రభుత్వాన్ని వైయస్ఆర్ జిల్లా వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షుడు డి.వి. శశికాంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. "కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసింది. పథకాలను అమలు చేయక, ప్రగతికి అడ్డు పడుతోంది," అని ఆయన మండిపడ్డారు. ప్రజలకు నేరుగా ప్రయోజనం కలిగే పథకాలపై సరైన దృష్టి లేకుండా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. పింఛన్ జాబితాల నూతనీకరణ, విద్యుత్ సబ్సిడీ వంటి కీలక ప్రభుత్వ పథకాల అమలులో వాయిదాలు, అక్రమాలు వెల్లివిరుస్తున్నాయని ఆరోపించారు. ఈ ప్రభుత్వం మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతుందని, ప్రజలు దీన్ని గమనించి, తగిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. "అసలు కూటమి అనే భావన ప్రజల ప్రయోజనాలకోసం కాకుండా, రాజకీయ లబ్దికోసమే రూపుదిద్దుకుంది," అని వ్యాఖ్యానించారు.

## రైతులకు కందులు, జొన్నలు పంపిణీ



ముద్దనూరు. జులై 29. ప్రభాతవార్త:

జాతీయ ఆహార భద్రత పథకం కింద ఉచితంగా ఎల్ ఆర్ జి 52 రకానికి చెందిన కంది విత్తనాలను, జొన్నలను మినీ కిట్ల రూపంలో మండలంలోని కొత్తపల్లె, దేనే పల్లె, బొందలకుంట, ఆరవేటి పల్లె, బడుగు వారి పల్లె గ్రామ రైతులకు మంగళవారం నాడు ఉచితంగా పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారివెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. తీసుకున్న ప్రతి రైతు తప్పకుండా పంట సాగు చేసి పంట నమోదు తప్పకుండా నిర్వహించుకోవాలని రైతులకు సూచించారు. బయోమెట్రిక్ పద్ధతిలో రైతులకు మినుములు రాగి విత్తనాలను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది, గ్రామ నాయకులు కొత్తపల్లె గ్రామ సర్పంచ్ అరుణమ్మ, బొందలకుంట బసయ్య, ఎంపీటీసీ మెంబర్ వెంకటసుబ్బయ్య, రైతులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

ముద్దనూరు. జులై 29. ప్రభాతవార్త:

మండల పరిధిలోని యామవరం గ్రామానికి చెందినఫీల్డ్ అసిస్టెంట్ శివప్రసాద్ ను మంగళవారం నాడు కడప తాడిపత్రి జాతీయ రహదారిలోని గ్రామ సమీపంలో రహదారిని దాటుతుండగా తాడిపత్రి వైపు నుంచి ముద్దనూరు వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఎగిరి సమీప పొలంలో పడడంతో రెండు కాళ్లకు తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు పేర్కొన్నారు. స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వగా సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తిని వాహనంలో ప్రధమ చికిత్స నిర్వహిస్తూ ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

## మదనపల్లి వన్ టౌన్ సిఐ సస్పెండ్

మదనపల్లె క్రైమ్, జులై 29 ప్రభాతవార్త .



మదనపల్లె ఒకటవ పట్టణ సిఐ ఏరిసావల్లిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మదనపల్లెలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఘటనలపై సీఐ చురుకుగా స్పందించకపోవడం, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి అభియోగాలపై సీఐని సస్పెండ్ చేశారు.

## విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు రక్తదాన శిబిరం

కురబలకోట జులై 29 ప్రభాత వార్త

విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి రమణారెడ్డి సహకారంతో రక్తదాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో సుమారుగా 200 మంది విద్యార్థులు పాల్గొని స్వయంగా వారి ఆరోగ్యాన్ని పరీక్షించుకొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ డి రమణారెడ్డి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చునని గుండె జబ్బులు మరియు స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చునని విద్యార్థులకు తెలియజేశారు. రోగులకు రక్తం చాలా అవసరమని రక్త దానం చేయడం ద్వారా శరీరంలో కొత్త రక్త కణాల ఉత్పత్తి జరుగుతుందని తద్వారా ఆరోగ్యం బాగుంటుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంజనీరింగ్ విభాగంకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు, విభాగాధిపతి హర్షద్ అలీ మరియు పద్మ సాధన ఫౌండేషన్ గ్రూప్ ఆఫ్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## జడ్పిటిసి ఉపఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు

ఒంటిమిట్ట జులై. 29( ప్రభాతవార్త)



జిల్లాలోని అతీతమైన రాజకీయంగా మారిన ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నిక ఎటువంటి సమస్యలకు లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయాంతరంగా వినియోగించుకునేందుకు పూర్తి సన్నాహాలతో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని వ్యూహ పథకాలతో శాంతియుతంగా నిర్వహించేందుకు భద్రత కల్పిస్తున్నట్లు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం పత్రికలతో మాట్లాడుతూ ఒంటిమిట్ట జడ్పిటిసి స్థానానికి ఆగస్టు 12వ తేదీన నిర్వహించబోయే ఉప ఎన్నికకు పూర్తి భద్రత కల్పిస్తున్నట్లు ఓటర్లు ఏ విషయంలోనూ భయభ్రాంతులకు గురి కావద్దన్నారు. మండల ప్రజలు తమ పైన పూర్తి నమ్మకంతో తమ ఓటు హక్కును స్వతంత్రంగా వినియోగించుకోవచ్చున్నారు. తాము హామీ ఇస్తున్నామన్నారు. కావున గ్రామాల్లో స్నేహ సంబంధాలు మెరుగుపరచుకొని కక్షలకు కార్కన్యాలకు పోకుండా ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నిక ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలని పత్రికా సమావేశంలో మండల ప్రజానీకాన్ని కోరడం జరిగింది.

## బ్యాంకుల ఆవరణలో పటిష్ట భద్రత ఏర్పరచుకోవాలి

ముద్దనూరు. జులై 29. ప్రభాతవార్త:



మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని యూనియన్ బ్యాంక్, ఏపీజీబీ బ్యాంక్, కెనరా బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిసిసి బ్యాంక్ ఆయా బ్యాంకుల ఆవరణలో, ఏటీఎం కేంద్రాలలో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసుకొని రాత్రి సమయంలో సెక్యూరిటీ గార్డులను తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక ఏఎస్ఐ రమేష్ ఏఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి మంగళవారం నాడు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఐదు ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకు మేనేజర్లకు నోటీస్ అందజేసినట్లు తెలిపారు. బ్యాంకు సిబ్బంది ఏటీఎం కేంద్రాలలో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి ఏటీఎం సేవలను వినియోగించుకునే సమయంలో మోసపూరిత వ్యక్తుల చేత మోసపోకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తెలియజేశారు.

## ల్యాండ్ డెవలప్మెంట్‌తో భూములకు మహర్దశ



తంబళ్లపల్లె జులై 29 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీ లోని రైతుల భూములు భవిష్యత్తులో ల్యాండ్ డెవలప్మెంట్ తో అభివృద్ధి చెంది వారికి మహర్దశ పట్టనున్నట్లు ఫోర్డు డైరెక్టర్ లలితమ్మ తెలిపారు. మంగళవారం ఆమె ల్యాండ్ డెవలప్మెంట్ కన్సల్టెంట్ ప్రహ్లాద తో కలసి పంచాయతీలోని పలు గ్రామాల పరిధిలోని పలు రకాల భూములను పరిశీలించారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు నేడు ప్రకృతి పరిరక్షణ, ఆరోగ్యరీత్యా ప్రకృతి వ్యవసాయంతో పంటలు పండించి తద్వారా మానవాళికి పర్యావరణ పరిరక్షణతో పాటు సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. భవిష్యత్తులో గుండ్లపల్లి పంచాయతీలో వారి భూములను అభివృద్ధి చేసి పంట సాగుతో బాటు సేంద్రీయ వ్యవసాయం పెంపొందించడానికి చేపట్టే ప్రణాళికను కూలంకశంగా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోర్డు ప్రతినిధులు రమణ, సంపూర్ణ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధిలో చేసిన రోడ్ల పనులు బాగున్నాయి



తంబళ్లపల్లె జులై 29 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం లోని ములకలచెరువు ప్రధాన రహదారి నుండి అన్న గారి పల్లి, మదనపల్లి ప్రధాన రహదారి నుండి మర్రిమాకుల పల్లె లకు గతంలో ఉపాధి హామీ నిధులతో వేసిన రోడ్డు పనులు బాగున్నాయని ఏపీ డి నంద కుమార్ రెడ్డి ప్రశంసించారు. మంగళవారం ఆయన క్వాలిటీ కంట్రోల్ డి ఈ భాస్కర్, సోషల్ ఆడిట్ డిఆర్పి శివకుమార్, పి ఆర్ ఏ ఈ వెంకటరమణ లు ఈ రెండు రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీడి నందకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పల్లె పండుగ లో నిర్మించిన సిసి రోడ్లు, గోకుల నిర్మాణాలు నాణ్యత లోపం లేకుండా పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. కొంతకాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ కూలీల డబ్బులు వారంలోపు జమ అవుతాయని తెలిపారు. ప్రస్తుతం ఉపాధి హామీ పనులు వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు. వారి వెంట ఉపాధి హామీ టి ఓ బాబాజీ, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ప్రభుత్వ పాఠశాల హెడ్ మాస్టర్

ఎడ్యుకేషన్ జులై 29 ప్రభాతవార్త :

భవిష్యత్తుకు పునాదులు వేస్తూ విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులను తీర్చిదిద్ది వారికి ఆదర్శంగా నిలవాల్సిన ఓ హెడ్ మాస్టర్ తప్పుడు అడుగులు వేస్తూ మద్యం మత్తులో పాఠశాలకు హాజర్ కమలాపురం మండలంలో పెద్దచెప్పలి ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హెడ్ మాస్టర్ ఓబుళరెడ్డి మంగళవారం పుల్‌గా మద్యం షేవించి మత్తులో తూగుతూ పాఠశాల వనరులు చచ్చాదుతుండగా హెడ్ మాస్టర్‌ను మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా మద్యం త్రాగడం తప్పే కానీ నేను వేరే ఏతప్పు చేయలేదని హెడ్ మాస్టర్ తన తప్పును సమర్థించుకోవడం గమనార్హం. ఈ విషయం ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం కావడంతో జిల్లా కలెక్టర్ ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టాలని డిఈఓ నీ ఆదేశించారు.

## పిడిఎస్యు రాష్ట్ర సదస్సు గోడ పత్రికలు ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ జులై 29 ప్రభాతవార్త :

ఆగస్టు నెల 4,5, 6,తేదీలలో నంద్యాల జిల్లా కేంద్రంలో పిడిఎస్ యు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్నాయని వాటిని తరగతులను జయప్రదం చేయాలని గోడ పత్రికలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలో, రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థిని విద్యార్థులు, యువత హాజరవుతున్నట్లు, ఈ క్లాసులకు యూనివర్సిటీ ప్రొఫెసర్లు మాజీ పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాలపై, విద్యారంగ సమస్యలపై ఈ క్లాసులలో, భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. నంద్యాల జిల్లా కేంద్రంలో మూడు రోజులు పాటు జరిగే క్లాసులను, జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నగర నాయకులు వసుంధర, భార్గవి, హర్షణీ, రాణి, కార్తీక్, సాయి, మహేష్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, కిరణ్, అబ్దుల్లా, కరీం బాషా, రఫీ, నాగేంద్ర, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## వైభవం గా నాగులచవితి

రామసముద్రం, జులై 29 ప్రభాతవార్త

రామసముద్రం మండలంలో నాగులచవితి పర్వదినం రోజున మంగళవారం నాగులుపుట్టకు, నాగ దేవతకు పూజలు చేసిన మహిళలు, పుట్టకు పూజలు చేసిన మహిళలకు సర్వమంగళకరమని అర్చకులు పేర్కొన్నారు, శ్రావణమాసం శుద్ధ చవితి పర్వదినంరోజున మహిళలు వేకువ జామున ఉపవాసదీక్షలతో నాగులపుట్టకు పాలు నాగుపడగులు వేసి, నాన బెట్టిన బెల్లం,బియ్యం, పండ్లు, ఫలహారాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.నాగదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు, అలాగే మండలంలోని మేజర్ పంచాయతీ చెంబకూరు ఆర్యవైశ్య మహిళలు భక్తులు నాగుల పుట్టకు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## కౌన్సిలర్లు లేవనెత్తిన సమస్యల పట్ల అధికారుల నిర్లక్ష్యం

### పరిష్కారం చూపని మున్సిపల్ అధికారులు

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా

ప్రొద్దుటూరు, జులై 29, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు లేవనెత్తిన సమస్యల పరిష్కారంపై అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఈ విషయంలో అధికారులు అలసత్వం స్పష్టమవుతోందని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత కౌన్సిల్ మాయాబజార్‌ను తలిపిస్తుందని, కౌన్సిల్ సమావేశాల్లో కౌన్సిలర్లు లేవనెత్తుతున్న సమస్యలు కమిషనర్ మరియు అధికారులు పరిష్కరించడం లేదని, కేవలం టైం పాస్ కోసం ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. సమావేశాలు టైం పాస్ కోసం నిర్వహించడం ఎందుకని, ఆ సమావేశాలు నిర్వహించాడనికి ప్రజా ధానం వృధా చేయడమేనన్నారు. మంచి నీటి పైప్ లైన్ మార్చడానికి కమిషనర్ తీసుకున్న చర్యలేవో తెలపాలన్నారు. పారిశుధ్యం అదుపులో ఉంచడానికి ఏమి చేస్తున్నారో తెలిపాలన్నారు. కూరగాయల మార్కెట్ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. దోమల నివారణకు నూతనంగా ఎన్ని ఫాగింగ్ మెషీన్స్ కొన్నారో తెలపాలన్నారు. వీటన్నిటిపై పట్టణ ప్రజలు గమనించి ప్రజల బాగు కోసం పట్టణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించాలని ఆయన కోరారు. ప్రజల సమక్షంలో బహిరంగంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జిల్లా సదస్సు ను జయప్రదం చెయ్యండి

ఎడ్యుకేషన్ జులై 29 ప్రభాతవార్త:

విభజన హామీలు, సేయిల్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆగస్టు 10వ తేదిన కడప నగరంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు నిర్వహించనున్నారు ఈ సదస్సులో మేధావులు, ప్రజలు నిరుద్యోగులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక అధ్యక్షులు వి నారాయణ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలపై చిన్న చూపు చూస్తుందని, రాష్ట్ర ఖజానాను మొత్తం తీసుకెళ్లి కేవలం రాజధాని సాకుతో ఒక ప్రాంతంలోనే నిధులు ఉపయోగించడమేంటని వారు ప్రశ్నించారు. వెనుకబడిన ప్రాంతాలలో ప్రాజెక్టులు పూర్తి కాకా రైతాంగం వ్యవసాయానికి నీరు అందక నిత్యం కరువు కాటకాలతో అల్లాడుతుంటే కూటమి ప్రభుత్వం మాత్రం ఏమి పట్టనట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని వారు దుయ్యబడ్డారు. రాజకీయ స్వలాభాలను పక్కనపెట్టి ప్రజలకు ఉపయోగపడే సాగునీటి ప్రాజెక్టులను త్వరగతిన పూర్తి చేయాలని లేకపోతే ఆందోళనకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక నాయకులు అంజి, జయవర్ధన్, సుబ్బరాయుడు, శంకర్, రాజేంద్రప్రసాద్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

రామసముద్రం జులై 29 ప్రభాతవార్త



రామసముద్రం మండలం దిన్నిపల్లి సమీపంలోని ఏపీ మోడల్ పాఠశాల కాలేజిలో, విద్యార్థులకు డ్రగ్స్, చట్టాలపై మంగళవారం అవగాహన కల్పించారు. మహిళల రక్షణ, డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకుని చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఫోన్ కు అలవాటు పడకండి పేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ కి జోలికి వెళ్ళకండన్నారు.ఫోన్ మంచికి వినియోగించు కోవాలన్నారు. నేను లైబ్రరీలోని పుస్తకాలు చదివి ఎస్సై అయ్యానన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మీ తల్లి దండ్రులకు మీరు చెప్పాలన్నారు. ఎట్టిపరిస్థితిల్లో ఓ టి పి నెంబర్ చెప్పకండన్నారు. మీకు మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని మీరు మాకు ఎప్పడైనా ఈనెంబర్ కు కాల్ 100,108 చేయండి మేము అందుబాటులో ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ బాబు, స్కూల్ ప్రిన్సిపాల్ మునిస్వామినాయక్ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, నాగరాజన్ భరత్ రెడ్డి,రాజేష్, ఖాజాఫీర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐబీఎం ఏఐ బూట్ క్యాంప్

కురబలకోట జులై 29 ప్రభాతవార్త

విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు విద్యార్థులకు ప్రపంచ స్థాయి టెక్నాలజీ నైపుణ్యాలు అందించేందుకు కీలకమైన అడుగు జరిగినది. ఐబీఎం స్కిల్ బిల్డ్ ఫర్ హైయెర్ ఎడ్యుకేషన్ ఎడునెట్ ఫౌండేషన్ సహాయంతో, ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ వంటి అనేక రంగాలలో ప్రాక్టికల్ అనుభవం కల్పించే విద్యా మోడల్స్ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటివరకు కలలోనే ఉన్న టెక్నాలజీ ఇప్పుడు తరగతి గదులలో ఐబీఎం వాట్సన్ స్టూడియో మరియు ఐబీఎం క్లౌడ్ ఆధారంగా రూపొందించిన ప్రాజెక్ట్స్ బేస్డ్ కోర్సులు విద్యార్థులను నేటి పరిశ్రమల అవసరాలకు సిద్ధం గా తీర్చిదిద్దుతాయి అని ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ తెలియజేశారు.ఎడునెట్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీ హరినారాయణ మాట్లాడుతూ ఈ స్కిల్ బిల్డ్ ప్రోగ్రాం ద్వారా, విద్యార్థులు ఒక సమగ్ర క్లౌడ్ ఆధారిత ఫ్లాట్ ఫామ్ పై నైపుణ్యం సాధించి, వారు పరిశ్రమలలో వాడే టూల్స్‌ను నేర్చుకోవడం ద్వారా తక్షణ ఉద్యోగ అవకాశాలకు పొందుతారని తెలియజేశారు. విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి రమణారెడ్డి మాట్లాడుతూ ప్రగతిశీల గ్రామీణ విద్య పరిపాటి కోసం గ్లోబల్ టెక్ సౌకర్యాలు ఇప్పుడు మా విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులకు నేరుగా అందుబాటులో వస్తున్నాయని, ఐబీఎంతో కలిసి విద్యార్థులకు బోధన చేయడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును స్వయంగా నిర్మించుకునే దిశగా విద్యార్థులు ముందడుగు వేస్తున్నారు తెలియజేశారు. ఇది కేవలం టెక్ విద్యా కాదు గ్రామీణ యువతకు గ్లోబల్ అవకాశాలు అందించే అభ్యుదయ ప్రణాళిక అని విశ్వం విద్యాసంస్థల అధిపతి శ్రీ ఏం ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.స్కిల్ బిల్ ప్రోగ్రాం నేరుగా విద్యా ప్రణాళికలతో కలిసిపోతుంది విద్యార్థులు తక్కువ ఖర్చుతో అధునాతన టెక్నాలజీ పై ప్రావీణ్యం పొందే అవకాశం పొందుతారని కొనియాడారు.

## నిషేదాజ్ఞలు ఉల్లంఘన

### - వెలిగల్లు ప్రాజెక్టులో విచ్చలవిడిగా చేపల వేట

గాలివీడు, జులై 29(ప్రభాతవార్త):

వెలిగల్లు జలాశయంలో రెండు మాసాల పాటు చేపలు పట్టడంపై నిషేధం ఉన్నా విచ్చలవిడిగా చేపల వేట కొనసాగుతోంది. జులై 1 నుండి ఆగస్టు 31 వరకు రెండు మాసాలు వెలిగల్లు ప్రాజెక్టులో చేపల వేట కొనసాగించరాదనే నిషేధాజ్ఞలు అమలుకావడం లేదు. ఈ రెండు నెలల కాలంలో మత్స్య సంపద పునరుత్పత్తి జరుగుతుంది. ఈ సమయంలో వేట సాగిస్తే మత్స్య సంపద హరించిపోతుందని, ముందస్తు జాగ్రత్తతో వేట నిలిపివేస్తారు. కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి మత్స్యకారులను ప్రలోభపెట్టి చేపలు పట్టిస్తున్నారు. సంతానోత్పత్తిని అడ్డుకోవడంతో పాటు ఉన్న మత్స్య సంపదను ఊడ్చేస్తున్నారు. అడ్డుకోవాల్సిన నిఘా యంత్రాంగం కళ్లకు గంతలు కట్టుకుని చోద్యం చూస్తోంది. రాత్రిళ్లు గుట్టుచప్పుడు కాకుండా వలలు వేసి తెల్లవారుజామున సరుకు మొత్తం గాలివీడు, రాయచోటి, మదనపల్లి, కడప ప్రాంతాలకు తరలిస్తున్నారు. చేపలు ఎవరూ పట్టడం లేదని అధికారులు చెబుతున్నప్పటికీ ప్రతిరోజూ ఉదయం గాలివీడు మార్కెట్లో మాత్రం టన్నుల కొద్దీ చేపలు ప్రత్యక్షమవుతుండటం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

### చర్యలు తీసుకుంటాం - రామాంజినాయక్,

జులై, ఆగస్టు నెలల్లో చేపల వేట నిషేధం. ఇది చేపలు గుడ్లు పెట్టే సమయం. సంతానోత్పత్తికి విఘాతం కలిగించరాదని నిషేధం విధించాం. ఎవరైనా అనధికారికంగా వేట సాగిస్తుంటే దాడులు చేస్తాం. ఎఫ్‌డీఓ సూచనల మేరకు చట్ట ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.



## పేదల కోసమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



ఇంటింటా కార్యక్రమంలో ఎమ్మెల్యే

**మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త :**

పేదల సంక్షేమం కోసమే ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం రూరల్ మండలంలోని కొండామర్రిపల్లె పంచాయితీ వికలాంగుల కాలనీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి కరపత్రాల ద్వారా ఇంటింటా ప్రజలకు అవగాహన కల్పించారు. వికలాంగుల కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందన్నారు. ఇప్పటికే పల్లెపండగ పేరుతో గ్రామాల్లో సిసిరోడ్లు, మురుగునీటి కాలువలు, కల్వర్టులు నిర్మించడం జరిగిందన్నారు. ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తాజ్‌మస్రూన్, పిఆర్ ఏఈ రమణ, టిడిపి నాయకులు షంషీర్, బెల్లె రెడ్డిప్రసాద్, జేసిబి వేణు, జేసిబి మధు, నవీన్‌చౌదరి, సుధాకర్, జయరామ్, బాలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వికలాంగుల కాలనీ నందు షేక్ ఇర్ఫాన్‌బాషాకు సిఎం రిలీఫ్‌ఫండ్ కింద రూ.16500లు, భూదేవికి రూ.35వేలు చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

## ఘనంగా నాసా అవార్డుల ప్రధానం



విద్యార్థులకు అవార్డుల ప్రధానం చేస్తున్న ప్రిన్సిపాల్

**మదనపల్లెక్రైం, జులై 29 ప్రభాతవార్త :**

పట్టణంలోని మల్లికార్జున సర్కిల్‌లోని శ్రీ చైతన్య టెక్నోస్కూల్‌లో నాసా అవార్డులను ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ప్రధానం చేశారు. ఈ అవార్డులను పట్టణంలోని మల్లికార్జునసర్కిల్, ప్రశాంత్‌నగర్‌లోని శ్రీ చైతన్య టెక్నోస్కూల్ రెండు బ్రాంచ్‌లు సంయుక్తంగా నిర్వహించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవానికి సంస్థ ఏజిఎం సురేష్, ఆర్ఐ శ్రీధర్, కోఆర్డినేటర్ రఘునాథ్‌లు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది నాసాలో పాల్గొని దేశ, రాష్ట్ర వ్యాప్తంగా విజేతలుగా నిలిచిన విద్యార్థుల అవార్డులు ప్రధానోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాల స్థాయినుంచి విద్యార్థులు నాసా వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని ఏజిఎం సురేష్ తెలిపారు. ఆర్ఐ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి శ్రీచైతన్య మంచి వేదిక అని కొనియాడారు. ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి, మహమ్మద్ రఫిలు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఆరు ప్రాజెక్టుల్లో అవార్డులను సాధించడం శ్రీచైతన్య విద్యార్థులు సాధించడం గర్వకారణమన్నారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు మొమెంటోలు, సర్టిఫికుట్లు, మెడల్స్‌ను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీన్‌లు నూర్ మహమ్మద్, గోపినాథ్, అనీల్‌కుమార్, సి.బ్యాచ్ ఇన్‌చార్జ్ వెంకటేష్, నాసా ఇన్‌చార్జ్, ఉపాధ్యాకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**గాలివీడు, జులై 29(ప్రభాతవార్త):**

సైబర్ నేరాలపై ఎస్ఐ రామకృష్ణ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించి గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, స్వీయరక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్‌లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండలని, సైబర్ నేరగాళ్లబారిన పడకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహనతోనే సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగులో చమర్తి



**సిద్ధవటం జూలై 29 ప్రభాతవార్త**

సిద్ధవటం మండలం మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని,దుబారా కంటే ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కూటమి ప్రభుత్వానికి అందరూ అండగా ఉండాలని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.మంగళవారం సిద్ధవటం మండలం మహబూబ్ నగర్ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి , మండల క్లస్టర్ ఇంచార్జి, దశరథ రామానాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి, కాడే శ్రీనివాసు నాయుడు, ఎక్స్ ఎంపీపీ, నరసింహారెడ్డి, నియోజవర్గం మైనార్టీ నాయకులు, డాక్టర్ వీరభద్రుడు, టిడిపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు సామా శ్రీనివాసులు, మాజీ కన్వీనర్, మామిడి సుబ్బారెడ్డి, సర్పంచ్ ప్రతినిధి, ప్రతాప్ నాయుడు, ఎక్స సర్పంచ్, సుబ్బారెడ్డి, బొడిచర్ల శ్రీనివాసులు, పుత్త విజయ్, ప్రసాద్ నాయుడు, హరి ప్రసాద్, శేఖర్ రెడ్డి, సుబ్బయ్య, రమణ యాదవ్, కృష్ణ యాదవ్, పాలకొండ యాదవ్, మహేశ్వర్ రెడ్డి, చెన్నకేశవులు, ఓబుల్ రెడ్డి, మురళి రాయల్, సాదా వెంకటేష్, రామకృష్ణ, నరసింహులు, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వరదరాజులరెడ్డిని పరామర్శించిన దేవగుడి నారాయణరెడ్డి

**జమ్మలమడుగు, జులై 29, ప్రభాతవార్త:**

ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకొని స్వగ్రామం అయిన కామనూరులో విశ్రాంతి తీసుకున్న ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని మంగళవారం మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన పలువురు ఉన్నారు.

## వైభవంగా పట్టాభి రాముని పట్టాభిషేకం



శ్రీ పట్టాభిరాముని మహోత్సవం

**పీలేరు జూలై 29 ప్రభాతవార్త :**

తితిదే ఆధ్వర్యంలోని స్థానిక పట్టాభిరామాలయంలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు అంకురార్పణతో అంగరంగ వైభవంగా వార్షిక పట్టాభిరాముడి పట్టాభిషేక మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అంతకు మునుపు ఆలయంలో సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై తదుపరి మూల విరాళ్లకు అభిషేకం, అర్చన, తోమాలసేవ తదితర కార్యక్రమాలతో పాటు నిత్యసేవలు జరిగాయి తదుపరి సాయంత్రం విశేషంగా అలంకరించిన ఆస్థాన మండపంలో పట్టాభిరాముడి పట్టాభిషేక మహోత్సవాలకు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య గణపతి పూజ, సేనాధిపతి పూజ అనంతరం అంగరంగ వైభవంగా అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేడు 30వ తేది బుధవారం సాయంత్రం శ్రీ సీతారాముల కల్యాణం, రాత్రి 7:30 గంటలకు బంగారు హనుమంతు వాహనంపై శ్రీ సీతారాములు వారు అధిరోహించి వాల్మీకిక్షేత్రంలోని నాలుగమాడ వీధుల్లో ఊరేగనున్నారు ఈ కార్యక్రమంలో వేదపండితులు క్రిష్టస్వామి భట్టార్, బషికా చార్యులు, తితిదే అధికారులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా జయంతి మహోత్సవాలు





**బ్రహ్మంగారిమఠం జూలై 29 ప్రభాతవార్త :**

స్వస్తిశ్రీ విశ్వావసు సంవత్సర శ్రావణ శుద్ధ పంచమి మంగళవారం రోజున కన్నుల పండుగగా శ్రీ ఈశ్వరి దేవి మఠము నందు పూజ శ్రీ మఠాధిపతులు శ్రీ శ్రీశ్రీ వీర శివకుమార స్వాములవారి ఆధ్వర్యంలో కార్యనిర్వహణాధికారి శ్రీ బి. వి జగన్మోహన్ రెడ్డి పర్యవేక్షణలో కన్నుల పండుగగా శ్రీ శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారి 322 వ జయంతి మహోత్సవాలు జరిగాయి. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై గణపతి హోమం ,కుంకుమార్చన హోమములు నిర్వహించారు. 108 కలశములతో మహిళా మణులు పురవీధుల గుండా బయలుదేరి శ్రీ మాత గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శించుకున్నారు. అనంతరం శ్రీ ఈశ్వరీ దేవి మాత దర్శనం ప్రదక్షిణాలు విశేషంగా 108 కలశముల స్వప్నాభిషేకం, పూర్ణాహుతి దేవీ హోమం, గుడి ఉత్సవం , సహస్ర దీపాలంకరణ, ఊయల సేవ గ్రామోత్సవం నిర్వహించారు. ఉదయం వచ్చిన భక్తులకు అల్పాహారం శ్రీ ఈశ్వరి దేవి భక్త బృందం, అనంతపురం జిల్లా కమలపాడు గ్రామం శ్రీ శాంతానంద రంగయ్య స్వాములవారి శిష్య బృందం ,మధ్యాహ్నం అన్నదానం ఉభయ దాతలు కడప జిల్లా బద్వేల్ వాస్తవ్యులు శ్రీ శే ధర్మిశెట్టి కూరగాయల వెంకటయ్య ధర్మపత్ని ఆది లక్ష్మమ్మ కుమారులు ధరిమిశెట్టి వెంకటసుబ్బయ్య ధర్మపత్ని లక్ష్మీ, ధరిమిశెట్టి శ్రీనివాసులు రాయల్ ధర్మపత్ని శ్రీ దేవి ,రాత్రికి అల్పాహారం దాతలు నంద్యాల జిల్లా మహానంది క్రాస్ రోడ్ దాడిశెట్టి బాలసుబ్రమణ్యం వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తహశీల్దారు కార్యాలయం తనిఖీ



కె.వి పల్లి రెవెన్యూ కార్యాలయంలో తనిఖీలు చేపట్టిన జెసి

**కె.వి పల్లి జూలై 29 ప్రభాతవార్త :**

అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మంగళవారం కెవి పల్లి మండల తహశీల్దారు కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా మండలంలో చేపట్టిన రీ సర్వే జరుగుతున్న తీరు, పిజిఆర్ఎస్ లో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, వెబ్ లాండ్ సవరణల కొరకు పంపిన ప్రతిపాదనలు మొదలగు విషయాలపై విచారణ జరిపారు. పిజిఆర్ఎస్ లో ప్రజల నుంచి స్వీకరించిన విన్నపాలను పరిశీలించి వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దారు బి. నరేంద్ర కుమార్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ బెంచీలు ఏర్పాటు



**రాజంపేట, జూలై 29 ప్రభాతవార్త**

ప్రజలకు వీలైనంత సేవ చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని లయన్స్ జోన్ చైర్మన్ పెనిగలపాటి చంద్ర నాయుడు పేర్కొన్నారు. మంగళవారం లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఆర్థిక సహకారం తో ప్రభుత్వ కాలేజీ మైదానం లోనూ, హైస్కూల్ మైదానం లోనూ ఏర్పాటు చేసిన బెంచీలను ఈ రోజు ప్రజలకు అందజేసినట్లు క్లబ్ అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా జోన్ చైర్మ న్ చంద్ర నాయుడు మాట్లాడుతూ తాను భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెక్రటరీ సింగం శెట్టి కృష్ణ కుమార్ ,మాజీ అధ్యక్షుడు సంగరాజు నరసింహ రాజు, మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సహకారం అంద చేస్తామని అన్నారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు శామీర్ భాష మాట్లాడుతూ ఈ లయన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన బెంచీలు క్రీడాకారులకు,వాకింగ్ చేసే వారికి, చక్కగా ఉపయోగ పడతాయని అన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించిన జి.సి.డి.ఓ

**బద్వేల్ అర్బన్, జులై 29, ప్రభాతవార్త**



వైఎస్ఆర్ కడప జిల్లా జి.సి.డి.ఓ. మరియు జిల్లా వొకేషనల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్ ఆరోగ్య మేరి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వొకేషనల్ ట్రైనర్స్ అయిన సునీల్ కుమార్, వాసుదేవ రెడ్డి, అక్షయ్ కుమార్ లను వారి వారి ట్రేడ్స్‌లో సాధించిన ప్రగతిని వివరంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వొకేషనల్ ఎడ్యుకేషన్‌ను పూర్తి స్థాయిలో అందించడానికి క్లాసులను కేటాయించాలని సూచించారు. అదేవిధంగా, ల్యాబ్ సౌకర్యాలను మెరుగుపరచుకోవాలని కోరారు. అనంతరం ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ రామయ్య తో సమావేశమై పాఠశాల స్థితిగతులు, విద్యార్థులు, సౌకర్యాలు తదితర విషయాలను సమీక్షించారు. జిల్లాలోనే పెద్ద పాఠశాలగా ఉన్న ఈ విద్యాసంస్థ అన్నింటికంటే ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, మేకల రామసుబ్బయ్య, బి. వెంకటసుబ్బయ్య, జి. ప్రకాష్ రావు, బి. నరసింహారెడ్డి, టి. తామస్ ఫ్రాన్సిస్ బాబు, కె. రామకృష్ణయ్య, ఎస్. దేవానందం తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని గోడ పత్రాలు విడుదల



**పులివెందుల,జూలై 29,ప్రభాత వార్త:**

రాష్ట్రంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని గోడ పత్రాలు విడుదల చేశారు. మంగళవారం పులివెందుల విద్యుత్ కళాక్షేత్రం నందు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపైన సమావేశం నిర్వహించారు. ఆగస్టు 7వ తేదీన చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని జయ ప్రధం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు గఫూర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కోటి రూపాయలు ఇన్సూరెన్స్ కార్మికులకు ఇవ్వాలి అని ఆగస్టు 8వ తేదీన చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు అందర్నీ రెగ్యులర్ చేయాలని అలాగే 2022 పిఆర్సి అరియర్స్ ను రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా ఇవ్వాలని అలాగే కొత్త ఆపరేటర్లందరికి పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ స్కిల్ చూసి స్కిల్ వేతనం ఇవ్వాలని ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్ వినియోగించాలని అలాగే కార్మికులకు అనారోగ్యం పాలైన యాక్సిడెంట్ గురైన ఉచితంగా అన్లిమిటెడ్ హెల్త్ కార్డులను కార్మికులకు ఇవ్వాలని అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేక పోవడం వళ్ళ సిఐటియు ఆధ్వర్యంలో చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క కాంట్రాక్టు కార్మికుడు ఈ ఆందోళన పోరాటంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## వానరం మృతి బాధాకరం..



**వేంపల్లి: జూలై 29 (ప్రభాత వార్త):**

వేంపల్లి పట్టణంలో వానరం మృతి చెందడం బాధాకరం అని బీజేపీ గాలి హరి ప్రసాద్ అన్నారు.ఈ మేరకు స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన గంద్రంగి జాతికి చెందిన వానరంనకు స్థానికులతో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించి,పూజలు నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అరుదుగా కనిపించే గంద్రంగి జాతి కి చెందిన వానరులు చాలా కాలం తరువాత వేంపల్లి కి వచ్చి మనుషులు ఇచ్చే ఆహార పదార్థాలను తీసుకొని వారితో ఎంతో సకృత తో మెలిగేవి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణిగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు ఆలయ ప్రతినిధులు శివయ్య భక్తులు పాల్గొన్నారు.





## ఎస్ఆర్ఐటీలో వర్క్‌షాప్

**ప్రొద్దుటూరు క్రైం, జులై 29, ప్రభాతవార్త:**

సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కాలేజీలో ఈఈఈ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో బీటెక్ ఈఈఈ విద్యార్థులకు ఇన్నోవేటీవ్ స్మార్ట్ ఎలక్ట్రిక్ వెహికల్స్ విత్ మ్యాట్ లాబ్ సొల్యూషన్స్ అనే అంశంపై రీసోర్స్‌పర్సన్లు అరుణ్ ప్రవీణ్‌రాజ్ కిరణ్‌బాబులు ఐదు రోజుల వర్కుషాపు ప్రారంభించడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండు రంగన్ రవి తెలిపారు. వర్కుషాప్‌లో భాగంగా రీసోర్స్ పర్సన్లు భవిష్యత్తులో ఎలక్ట్రికల్ వాహనాల డిజైన్ సిమ్యులేషన్ గురించి వివరంగా తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ డా.ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి, కోఆర్డినేటర్ మనోజ్, అధ్యాపకులు పాల్గొన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజ్వేర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డిలు మాట్లాడుతూ వర్కుషాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## బడి బయట పిల్లల కోసం ప్రత్యేక డ్రైవ్.



**చిట్వేలి, జూలై 29, ప్రభాతవార్త:**

జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు మరియు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ దుర్గరాజు ఆదేశాల మేరకు బడి బయట పిల్లల గురించి సిఆర్పిలకు ప్రత్యేక సూచనలు ఇచ్చారు. ఇందులో భాగంగా మంగళవారం సిఆర్పి చంద్రశేఖర్ రాజుకుంట ఎస్టీ కాలనీలో చదువుకు దూరంగా ఉన్న బాలబాలికలు కలిపి 12 మందిని చిట్వేలి ఉన్నత పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అచ్చం దుర్గరాజు మాట్లాడుతూ సమాజంలో వ్యక్తి విలువను పెంచే ఏకైక సాధనం చదువు మాత్రమేనని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్య వసతులను ఉపయోగించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పనులకు తీసుకెళ్లకుండా బడులకు పంపాలని విన్నవించారు. ఆగస్టు నెల నుంచి మూడు కిలోమీటర్ల పైబడి దూరం నుంచి వచ్చే విద్యార్థులకు 600 రూపాయలు రవాణా బత్యం ప్రభుత్వం ఇస్తుందన్నారు.అలాగే పిల్లలకి సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్టు ని పిల్లలకి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఉపాధ్యాయలు శ్రీను వాసులు, ఎన్సిసి రాజశేఖర్, సీఆర్పీ చంద్రశేఖర్,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కంపచెట్లతో నిండిన చింతకుంట చెరువు కట్ట

**దువ్వూరు, జూలై 29, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చింతకుంట చెరువుకు సంబంధించిన కట్ట పూర్తిగా కంపచెట్లతో నిండిపోయింది. గత ఏడాది సుమారు కోటి రూపాయల ఖర్చుతో చింతకుంట చెరువు కట్టను పటిష్టం చేశారు. ఏడాదికే తిరిగి కట్ట వెంబడి కంపచెట్లు మొలచి మనుషులు పోయేదానికి కూడ ఇబ్బంది కరంగా మారింది. ఈ చెరువు ద్వారా సుమారు 600ఎకారలు సాగు నీరు అందుతుంది. అలాగే చింతకుంట, మీర్జఖాన్ పల్లె, రామాపురం తదితర గ్రామాలకు నీటి వసతి పొందే అవకాశం కూడ ఉంది. చెరువులో నీరు ఉంటే ఆ ప్రాంతంలోకి కొన్ని బావులకు కూడ సమృద్ధిగా నీరు లభిస్తుంది. అటువంటి చెరువకు ఆలలనా పాలనా లేక పూర్తిగా కంపచెట్లతొ నిండిపోయి ఉంది. ఇటివల తెలుగు ద్వారా చింతకుంట చెరువుకు నీటిని వదిలారు. నీటిని వదిలే ముందర చింతకుంట చెరువు కట్టపై ఉన్న కంపచెట్లను తొలగించే ప్రయత్నం అధికారులు చేయలేదు. గతంలో పనులు చేసి వ్యక్తులు సక్రమంగా చేయకపోవడంతో కంప చెట్లు ఇతర మొక్కలు మెలచి అధ్వాన్నంగా తయారైంది. పనులు చేసిన ఏడాదికే తిరిగి యదాస్థలికి చేరడంతో చింతకుంట రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైన మైనర్ ఇరిగేషన్ అధికారులు స్పందించి చింతకుంట చెరువు కట్ట మీద ఉన్న కంపచెట్లను తొలగించాలని రైతులు కోరుతున్నారు.







కడప జిల్లా

పోరుమామిళ్ళ, జమ్మలమడుగు, చెన్నూరు, కొండాపురం, ఎర్రగుంట్ల రూరల్, గోపవరం, అట్లూరు, సికెదిన్నె, కడపక్రైమ్, చక్రాయపేట

అన్నమయ్య జిల్లా

వాయల్పాడు, రైల్వేకోడూరు, వీరబల్లి, రాయచోటి, నందలూరు, కలకడ

ఇంటర్వ్యూ తేది : 31.07.2025

మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086